# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం.**



కాలేజీకి టైమయ్యిందని ఆదరా బాదరా భోజనం చేస్తున్న నేను... 'పోస్టు' అన్న కేకతో వీధివాకిట్లోకి పరిగెత్తుకొచ్చాను ఎంగిలిచేత్తోనే. నాకు ఆత్మీయులు సరోజ, లలిత ఇద్దరే. నాకు తరచూ ఉత్తరాలు రాసేది కూడా వాళ్ళే. పోయిన వేసవిలో సరోజ పెళ్ళయింది. అప్పటినుండి దాని దగ్గరనుండి ఉత్తరమే లేదు. కొత్త కాపురం కదా, బిజీగా వుండి వుంటుందనుకున్నాను.

బరువైన కవరందించాడు పోస్టుమేన్. అడ్రెస్ టైపు చేసుంది. ఆదుర్దా పట్టలేక ఎంగిలి చేత్తోనే కవరు చించాను. ఆశ్చర్యం! సరోజ దస్తూరీ! ఉండబట్టలేక భోజనం చేస్తూనే చదువుతున్నాను. అమ్మ విసుక్కుంటోంది. "భోజనం చేసాక చదువుకోరాదుటే! ఇంతలో ఏం కొంప మునిగిందటా?''

కొత్త కాపురపు కథలూ, కలలూ మోసుకు రావలసిన జాబు బరువుగా కదిలింది.

డియర్ కమలా!

నా దగ్గరనుండి ఎంత మంచి కబుర్లో విందామని ఎదురుచూస్తుంటావు. బహూశా నీ ఊహలన్నీ తలక్రిందులు చేస్తున్నందుకు విచారిస్తున్నాను. మనసంతా గూడుకట్టుకున్న విషాదంతో, మోయలేని బరువుతో నీకీ ఉత్తరం రాస్తున్నాను. పెళ్ళిలో మా ఇద్దర్నీ చూసి అందరూ చిలకా గోరింకల్లా వున్నారని మురిసిపోయారు. మీ ఆయన సినిమా హీరోలా వున్నాడే అని ఏడిపించారు మీరంతా. ఆస్తి, అంతస్తు, అందం, అనురాగం అన్నీ సమపాళ్ళలో కలిసిన భర్త లభించాడని పొంగిపోయాను. జీవితం పున్నమి వెన్నెలలా, ఆనందభైరవిలా తీయగా సాగిపోతుందనుకున్నాను.

# సింపతీ





**-బద్దిగం పాండురంగారెడ్డి**



## సైకిల్ ర్యాలీ

పోలీస్‌స్టేషన్‌కి వచ్చిన వ్యక్తి ఎస్సై గారితో ఇలా అన్నాడు. ''సార్! నా సైకిల్ షాప్‌లోంచి సైకిళ్ళన్నీ దొంగలు ఎత్తుకెళ్ళారు. దయచేసి వాళ్ళను పట్టుకోండి.''

''వార్నీ! ఐతే రాత్రి మా స్టేషన్ ముందు నుంచి పోయింది 'సైకిళ్ళ ర్యాలీ' కాదన్న మాట'' అన్నాడు ఎస్సై.

## కవిత్వం

''నా కవిత్వం వింటే ప్రకృతి పరవశించ వలసిందే'' చెప్పాడు ఓ కవి ఎడిటర్‌తో.

''అంతేకాని పాఠకులు మాత్రం అస్సలు చలించరంటావు'' అన్నాడు ఎడిటర్ రక్కున అందుకొని.

## నిప్పులాంటి నిజం

''ఒక్కసారైనా మీ జీవితంలో నిజం చెప్పారా?'' అడిగింది సునీత భర్తని.

''నిజం నిప్పులాంటిది. కాలుతుందేమోనని చెప్పలేదు'' అన్నాడు భర్త.

**- చిన్నా**
(కొంగరకలాన్)



పెళ్ళయిన మరుక్షణం నుండి వదినా, వదినా అంటూ కొంగు పట్టుకు తిరిగే మరుదులూ, ఆడపడుచులూ, కాలు కిందపెడితే కరిగిపోతానేమోనన్నంత ఆప్యాయత, ఆదరం ఒలికించే అత్తగారిని చూసి సరోజ ఎంత అదృష్టవంతురాలు అనుకున్నారంతా.

జీవితం నన్ను భయంకరంగా వంచించింది. నేను మోసపోయాను కమలా! ఆరునెలల ఈ సంసారం అరవై సంవత్సరాలయినట్లుంది. భగవంతుడు నా మీద పగబట్టి నన్నీ కొంపలో పడేశాడు. నేనొచ్చాక ఇంట్లో పనిమనిషి ఖర్చు తప్పింది. నిద్ర మంచం మీదనుండి రాత్రి పడుకోబోయేవరకూ మా అత్తగారికి ఆయినదానికి, కానిదానికి నన్ను తప్పు పట్టడం తప్ప వేరే పనేముండదు. ఇక ఆయన సంగతి చెప్పనవసరం లేదు. నన్ను చూస్తేనే ఆగర్భశత్రువుని చూసినట్టు మండిపడుతుంటారు. కావలసినంతమంది గర్ల్‌ఫ్రెండ్స్, పేకాట ఫ్రెండ్స్, బుడ్డి ఫ్రెండ్స్! ఇక నా అవసరమేముంది. ఇంటికెప్పుడొస్తారో ఆయనకే తెలియదు.

మీరంతా హాయిగా చీకూ, చింతా లేకుండా ఉద్యోగాలు చేసుకుంటున్నారు. జీవితంలో మళ్ళీ ఇంత దౌర్భాగ్యం దొరకదేమోనన్నట్లు అమ్మా నాన్న నన్నీ రొంపిలో దిగేసారు, జీవితాంతం లేవడానికి వీల్లేకుండా.

కమలా! నీవు మాత్రం ఇలాంటి లంపటాలు తగిలించుకోకు. ఇప్పటికే నా బాధంతా వెళ్ళబోసుకుని నీ మనస్సు పాడు చేసుంటాను. నన్ను క్షమించు. ఈ అభాగ్యురాలిని మరచిపోవద్దు.

ఈ బాధలూ, కష్టాలూ భరించలేక జీవితం నుండి ఏ క్షణాన శెలవు తీసుకుంటానో!

నీ
సరోజ.

ఉత్తరం చదువుతూనే మనసంతా కెలికినట్లయింది. సరోజ ఎంతో అదృష్టవంతురాలనుకున్నాను. శివరాం అన్ని విధాలా సరోజకు తగిన వరుడనుకున్నాను. కాని ఇలాంటి మేకవన్నె పులి అనుకోలేదు. అందమైన విగ్రహంలో ఇంత భయంకరమైన మనస్సు దాగివుందన్నమాట.

వెంటనే వెళ్ళి సరోజ భర్తను, అత్తగారిని నాలుగు దులిపేద్దామన్నంత కోపం వచ్చింది. తొందరపడితే పర్యవసానం ఎలా వుంటుందో? మేలు చేయబోయి సరోజకు కీడు చేసిన దాన్నవుతానేమోనన్న ఆలోచనతో ఆ ప్రయత్నం విరమించుకున్నాను.

నాకు చేతనైనంతగా ఓదారుస్తూ సరోజకు ఉత్తరాలు రాశాను. సరోజ చిన్నాడపడుచు మా కాలేజీలోనే లెక్చరర్‌గా పనిచేస్తూంది. వుండబట్టలేక ఆ అమ్మాయితో చూచాయగా అన్నాను, సరోజ అత్తవారింట్లో పడుతున్న బాధల గురించి. ఆ అమ్మాయి బోల్డంత ఆశ్చర్యపడిపోయి ''మా ఇంట్లో అందరికీ వదినంటే చాలా ఇష్టం. మా అమ్మ ఎంతో అపురూపంగా చూసుకుంటుంది. మా అన్నయ్యకు పంచ ప్రాణాలూను. మీరెందుకలా అనుకున్నారు?'' అని నన్నే ఎదురుప్రశ్న వేసింది.

నేను మాట దాటేసాను. ఎవరి వాళ్ళను వాళ్ళు అలాగే అనుకుంటూంటారు అనుకున్నాను మనసులో.

సరోజ దగ్గరనుండి తరచూ ఇలాంటి ఉత్తరాలే వస్తుండేవి. నేను ఓదారుస్తూ రాస్తుండేదాన్ని అంతకంటే చేసేదేమీలేక. ఎన్నోసార్లు సరోజను చూసి రావాలనిపించేది. అతికష్టమీ్మద ఆ కోరికను అణచి పట్టేదాన్ని.

ఇంతలో మా పిన్నికొడుక్కి రాజమండ్రిలో సంబంధం కుదిరిందని తెలిసింది. తప్పకుండా రమ్మని శుభలేఖతోపాటు ఉత్తరం రాసింది పిన్ని. ఇలాగైనా సరోజను చూడ్డం అవుతుంది గదాని సరాసరి నేను రాజమండ్రి వస్తున్నట్లు రాసాను పిన్నికి. ఎంతో కాలానికి సరోజను చూడగలుగుతున్నందుకు సంతోషం ఓవైపు, దాన్ని ఎటువంటి పరిస్థితులలో చూడవలసి వస్తుందోనన్న దిగులు మరోవైపు.

రాజమండ్రి స్టేషన్‌లో రైలు దిగగానే ముందు సరోజా వాళ్ళింటికి వెళ్దామనిపించింది. కాని వాళ్ళిల్లు స్టేషన్‌కి చాలా దూరం. ఊరుకు పెడగా వుంటుంది. అందువలన ఒక్కదాన్ని వెళ్ళలేక ఆడపెళ్ళివాళ్ళింట్లో ఎవరినన్నా తోడు తీసుకెళదామని ముందు విడిదికి వెళ్ళి.. స్నానపానాదులు ముగించుకుని అక్కడినుండి ఆడపెళ్ళివారింటికి వెళ్ళాను పెళ్ళికూతురును చూడాలన్న కుతూహలంతో. సరోజ నా స్నేహితురాలని తెలియగానే సరోజ గురించి, వాళ్ళ అత్తగారి గురించి ఎంతో అబ్బురంగా మాట్లాడ్డం మొదలెట్టారు. వాళ్ళ మామగారు ఆ ఊళ్ళో వన్ ఆఫ్ ది బిగ్ విగ్స్. బహుశా అందుకనే ఇది ఇంత పాపులర్ అయిందేమో!

"మీ సరోజ చాలా అదృష్టవంతురాలు. అతను భార్య గీసిన గీటు దాటడు. అత్తగారు సరేసరి. మా కోడలు మా ఇంటి మహాలక్ష్మి అన్నట్లు అపురూపంగా చూసుకుంటుంది. కోడలు ఆ ఇంట్లో అడుగు పెట్టిన వెంటనే మామగారికి వ్యాపారం



లాభాల పంట పండించిందట. కొడుక్కి ప్రమోషను, అత్తగారికి ఆరోగ్యం, ఒకటేమిటి? ఆ ఇంట్లో ఏ మంచి జరిగినా మా కోడలు మహత్యమే'' అంటున్నారు వాళ్ళు.

ఇది అక్కడ అమ్మలక్కలు చెప్పినదాని సారాంశం.

ఇది వినేసరికి నాకు తల తిరిగింది. సరోజ రాసిన దానికి, వీళ్ళు చెప్పిన దానికి ఎక్కడా పొంతన లేదు. ఊళ్ళో అంతా వాళ్ళ గురించి ఇంత మంచిగా చెప్పుకుంటుంటే సరోజ అలా బాధపడుతూ ఎందుకు రాసిందా అని చాలాసేపు మథన పడ్డాను. ఆలోచించగా నాకు ఒక్కటే తోచింది. ఏ స్త్రీ అయినా తన భర్త గురించి అంత చేటు అబద్ధాలు చెప్పదు. కనుక సరోజ అత్తవారే ఇంట్లో సరోజని నానా బాధలు పెడుతూ, బయటవారి దగ్గర ఎంతో ప్రేమ నటించే చాకచక్యంగల వాళ్ళయి వుండాలి. పాపం సరోజ! ఎంత భయంకరమైన వలలో చిక్కుకుంది? ఇలా అనుకోగానే ఇంక నాకు ఒక్క క్షణం మనస్సు నిలవలేదు. మనిషిని తోడు తీసుకుని ఆటోలో సరోజ వాళ్ళింటికి బయల్దేరాను.

నేను వెళ్ళేసరికి సరోజ ఇంట్లో లేదు. వాళ్ళత్తగారు నన్ను చూడగానే గుర్తుపట్టి ఎంతో మర్యాద చేసారు.

"సరోజ ఎక్కడికి వెళ్ళిందండీ? ఎంతసేపట్లో వస్తుంది?'' అని అడిగాను.

"రేపు శివరాం పుట్టిన రోజు. అందుకని ఇద్దరూ కలిసి బయటికెళ్ళారు టైలర్ దగ్గర బట్టలు తీసుకొస్తామని''

నేను కాఫీ తాగుతున్నంతసేపూ ఆవిడేవో కబుర్లు చెప్తూనే వున్నారు.

"సరోజ చాలా కలివిడిగల పిల్ల. మా కుటుంబంలో ఎంతో బాగా ఇమిడిపోతుంది. చదువుకున్న పిల్లయినా వంటా పెట్టా అన్నీ ఎంతో పొందికగా చేస్తుంది. అయినా ఇంకా నాకు ఒంట్లో ఓపిక ఉంది కదా! ఇప్పట్నుంచే వంటిల్లు అప్పగించడం ఎందుకని నేనే చేయనివ్వను.''

ఘటికురాలు అనుకున్నాను మనస్సులో.

ఇంతలో ఇంటిముందు మోటార్‌సైకిల్ ఆగింది. మోటార్ సైకిల్‌మీద శివరాం, అతన్ని వాటేసుకుని సరోజ.

శివరాం ఏదో గలగలా మాట్లాడేస్తున్నాడు. సరోజ పగలబడి నవ్వుతోంది. చీకూ చింతా లేకుండా చిలకా గోరింకల్లా ఉన్నారనుకుంటారు- ఆ క్షణంలో వాళ్ళను చూసిన వాళ్ళెవరైనా.

నన్ను చూస్తూనే సరోజ నవ్వు ఆగిపోయింది. దాని ముఖం పాలిపోయింది. తొట్రుపాటు అణచుకుంటూ-

"ఎప్పుడొచ్చావే?'' అని కావిలించుకున్నంత పనిచేసింది.

"అన్యాయం సరోజా! నన్నెదురుగుండా పెట్టుకుని'' అన్నాడు శివరాం.

నేను నవ్వకుండా ఉండలేకపోయాను. మంచి నటుడే అనుకున్నాను.

ఉన్న కాసేపు సరోజ, శివరాం అతిథి మర్యాదలతో నన్ను ఉక్కిరి బిక్కిరి చేసేసారు. తెల్లవారు ఝామున పెళ్ళయ్యాక పొద్దుటే వచ్చేస్తానని చెప్పి పెళ్ళివారింటికెళ్ళాను. నా మనస్సునిండా లక్ష ప్రశ్నలు, కోటి సందేహాలు! నేను చూసింది నిజమో, సరోజ రాసింది నిజమో తెలియడం లేదు. నాకెందుకో మళ్ళీ సరోజ వాళ్ళింటికి వెళ్ళాలనిపించలేదు. తెల్లవారింది. మగపెళ్ళివారితో పాటు నేనూ ప్రయాణమవుతున్నాను.

హడావుడిగా వచ్చేసాడు శివరాం "సరోజ మిమ్మల్ని వెంటబెట్టుకు మరీ తీసుకురమ్మంది'' అంటూ.

ఇక నాకు వెళ్ళక తప్పలేదు. అందులో ఆరోజు ఆదివారం. సెలవు లేదనడానికూడా వీల్లేకపోయింది.

సరోజ వాళ్ళింట్లో గడిపిన ఆ ఒక్కరోజులో దానికి ఆ ఇంట్లో వున్న స్థానమేమిటో గ్రహించగలిగాను. అత్తగారూ, మామగారూ, మరుదులూ, భర్త అంతా అనుక్షణం ఉపగ్రహాల్లా దాని చుట్టూ తిరగవలసిందే!

రోజూ వంటేమి చేయాలో సరోజ నిర్ణయించాలి. శ్రీవారు బట్టలేమి వేసుకోవాలో, ఏ సినిమాకి వెళ్ళాలో ఒకటేమిటి ప్రతిదీ సరోజ మాట ప్రకారం జరగవలసిందే.

నేనింక ఉండబట్టలేక వచ్చేముందు అడిగేసాను "నీవింత సుఖంగా వుంటూ వుంటే నాకన్ని కష్టాలు పడుతున్నట్లు రాశావు?''


"రెండ్రోజులుండి పోయేవాళ్ళకు అలాగే అనిపిస్తుంది మరి!'' సరోజ కళ్ళనీళ్ళు పెట్టుకుంది.

నాకు చిరాకేసింది. నాకు తెలుసు, దాని ఏడుపు గుండెల్లో నించి వచ్చింది కాదని.

నన్ను దిగబెట్టటానికి శివరాం, సరోజ స్టేషనుకొచ్చారు. రైలు కదులుతూండగా సరోజతో అన్నాను, "తెలివి తక్కువగా ప్రవర్తించి పండంటి సంసారాన్ని పాడు చేసుకోకు.''

నేను రాజమండ్రి నుండి తిరిగొచ్చిన సాయంత్రం వేం లలిత వచ్చింది.


"ఇవ్వాళా రేపూ




# న్యూయార్క్ పార్క్‌కి కొత్త రకం గేట్లు

న్యూయార్క్ నగరంలోని క్రిస్టో పార్క్ అందరినీ అలరిస్తుంది. అయితే మరింత పాపులర్ కావాలని అక్కడివారు ఈ పార్క్‌కి కొత్తరకం గేట్లు డిజైన్ చేసారు. కాషాయరంగు వస్త్రాలతో తయారు కాబడిన ఈ ఎంట్రెన్స్ గేట్లు మైకేల్ గ్లూంబర్గ్ డిజైన్ చేసాడు. నలభై సంవత్సరాల అనుభవం కలిగిన ఇతను ఆ పార్కుకి గేట్లు కొత్తరకంగా డిజైన్ చేసి పలువుర్ని ఆకర్షించగలిగాడు. అయితే ఈ ఆధునిక డిజైన్లు కొరకు మూడు మిలియన్ డాలర్లు ఖర్చు అవుతుందని తేలిందిట. కాషాయపు తెరలతో డిజైన్ చేసిన ఈ గేట్లు విదేశీ యాత్రికుల్ని అబ్బురపరుస్తోంది. మన సినీ నిర్మాతల దృష్టి ఇంకా వీటిపైన పడినట్లులేదు. లేకుంటే ఓ నాలుగు డ్యూయెట్లు తీయక పోతారా! మనం చూడకపోతామా!

– శశి







## అరుదైన కలయిక

తమ అభిమాన తారలంతా కలిసి ఒకే సినిమాలో నటిస్తే ఎంత బావుంటుందో అనుకుంటారు ప్రేక్షకులు. ఇద్దరు అందాల రాణులు కలిసి ఒకే సినిమాలో నటిస్తే ఎలా వుంటుంది? కాస్త టెన్షన్‌గానే వుంటుంది చూసేవాళ్లకి. కానీ మాజీ మిస్ వరల్డ్ ప్రియాంకా చోప్రా ఈ విషయంలో గుడ్‌గాళ్ అనిపించుకుంది. అసలు కథ మాజీ మిస్ యూనివర్స్ లారా దత్తా నటిస్తున్న 'అందాజ్'లో ప్రియాంకా కూడా ఓ హీరోయిన్. ఇద్దరూ షూటింగ్‌లో యూనిట్‌తో ఎంతో సహకరించడమే కాదు, ఒకరికొకరు ఎంతో సమన్వయంతో పనిచేశారుట. లారా అయితే ప్రియాంకా చోప్రా సహకారానికి సంబరపడిపోయింది. 'నిజంగా ప్రియాంకా ఎంత మంచమ్మాయో' అంటూ కితాబునిచ్చేసింది. ఈ సినిమా హిట్ అయితే వీరిద్దరి కాంబినేషన్లో మరో సినిమాని ప్రేక్షకులు ఆశించవచ్చేమో!

-రాజా

కూడా సెలవు పెట్టావు కదా. సరోజ వాళ్ళింట్లో ఈ రెండు రోజులు ఉంటావనుకున్నాను. అప్పుడే వచ్చేసేవేమే? సరోజ ఊళ్ళో లేదా?''

లలిత ప్రశ్న మీద ప్రశ్న.

సరోజ, లలిత చిన్నప్పటినుండి కలిసి చదువుకున్నారు. వాళ్ళిద్దరి ఇళ్ళు కూడా పక్కపక్కనే అవడంతో ఎప్పుడు చూసినా ఒకర్నొకరు అంటిపెట్టుకు వుండేవారు. మధ్యలో వచ్చి కలిసినదాన్ని నేనే. బిఏలో సరోజ గ్రూపు, నా గ్రూపు ఒకటే అవడంతో అనుకోకుండా మా ఇద్దరిమధ్యా సాన్నిహిత్యం పెరిగింది. ఎందుకోగాని ఇరవైనాలుగు గంటలూ కలిసి తిరిగినట్టు కనిపించే సరోజ లలిత మధ్య మానసికంగా ఎంతో దూరంగా ఉన్నట్టు అన్పించేది.

సరోజ ఎంతో బాధపడుతూ రాసిన విషయాలేవీ నేనింతవరకూ ఎవ్వరితోనూ అనలేదు. ఇప్పుడు నా మనసంతా గందరగోళంగా వుందేమో- నాకు తెలియకుండానే అన్ని విషయాలూ లలితతో చెప్పేసాను.. నాకు సరోజ రాసినవీ, వాళ్ళూ, వీళ్ళూ చెప్పగా విన్నవీ, నేను కళ్ళారా చూసినవీ.

"నాకెందుకో సరోజ మాటలు నమ్మబుద్ధి కావడం లేదు. ఈ విషయంలో సరోజ అబద్ధాలు చెప్పవలసిన అవసరమేమిటో అంతకన్నా అర్థం కావడంలేదు'' ఆశ్చర్యంగా అన్నాను.

లలిత నా మాటలు చాలా తేలికగా తీసుకుని నవ్వేసింది.

"నువ్వొట్టి పిచ్చి మొద్దువి. అందుకే నీకీ కాశీ మజిలీ కథలు చెప్పింది సరోజ. సరోజ సంగతి నీకు పూర్తిగా తెలియదు. అవసరం రాలేదు కనుక నేను కూడా నీకింతకాలం చెప్పలేదు. సైకాలజీలో ఈ లక్షణాలన్నీ ఏమంటారో నాకైతే తెలియదు కాని దానికెప్పుడూ ఎదుటివాళ్ళ సానుభూతి కావాలి. ఆ సానుభూతి సంపాదించడానికి ఎన్ని కథలైనా అల్లుతుంది. ఏమైనా చేస్తుంది''

"కేవలం సానుభూతి కోసం ఎవ్వరైనా ఇలా చేసారంటే నేను నమ్మను.'' లలిత మా ఇద్దరి స్నేహాన్ని చూసి ఓర్వలేక ఇలా చెప్తోందేమో అని నా అనుమానం.

"నీవు నమ్మినా నమ్మకపోయినా ఇది మాత్రం నిజం. ఈ జబ్బు సరోజకు చిన్నప్పటినుండి ఉంది. దానికి మూడు సంవత్సరాలప్పుడే వాళ్ళమ్మ చనిపోయింది. వచ్చినావిడ పిల్లను సరిగా చూస్తుందో చూడదోనన్న శంకతో వాళ్ళ నాన్న గారు చాలాకాలం పెళ్ళి చేసుకోలేదు. చివరకు వాళ్ళమ్మ చెల్లెలే దీనికోసమని కావాలని పట్టుబట్టి చేసుకుంది. వాళ్ళ పిన్నికి, నాన్నగారికి కూడా ఇదంటే పంచప్రాణాలూనూ. కిందపెడితే అరిగిపోతుంది, పైన పెడితే కరిగిపోతుంది అన్నంత అపురూపంగా చూసుకునేవారు పాపం! ఇదేమో బయట అందరితోటీ వాళ్ళ పిన్ని గురించి, నాన్నగారి గురించి నరరూప రాక్షసులన్నట్టు వర్ణించి చెప్పేది. అది ఎంతటి దంటే వాళ్ళ పిన్ని కష్టపెడుతుందని నిరూపించడానికి నిజంగానే ఒంటిమీద వాతలు పెట్టుకొచ్చేది. స్కూల్లో పిల్లలూ, టీచర్లు అందరూ దీన్ని చూసి జాలిపడని వారు లేరు. నాకు నిజం తెలిసినా పనిగట్టుకుని ఎవరితోనూ చెప్పలేకపోయేదాన్ని. చెప్పినా బహుశా ఎవరూ నామాట నమ్మేవారు కాదేమోలే! అక్కడికీ ఉండబట్టలేక అప్పుడప్పుడూ అడిగేదాన్ని 'ఎందుకే మీ పిన్నిమీద ఇలా లేనిపోనివి చెప్తావని?'

నీకేం తెలుసునని నన్ను కూడా బుకాయించేది. వాళ్ళ నాన్నగారితో వాళ్ళ పిన్నిమీద సవాలక్ష పితూరీలు చెప్పి ఇంట్లో రాజకీయ యుద్ధం సృష్టించేది. పాపం ఆవిడ మా అమ్మకు చెప్పుకొని ఏడుస్తుండేది. 'ఇంట్లో ఎంత గోలయినా ఫరవాలేదు పిన్నిగారూ, ఊరూ వాడా ఏకం చేస్తుంది. దానికి నామీద ఎందుకింత కసో నాకర్థం కావడం లేదు. అక్కకూతురుకదా, బయటవాళ్ళొస్తే బాగా చూడరేమోనని, కోరి నేనీ పెళ్ళి చేసుకున్నందుకు భగవంతుడు నాకీ శిక్ష విధించాడు'' అని.

లలిత చెప్పింది వింటుంటే నాకు నిజంగా కాశీ మజిలీ కథ వింటున్నట్లే ఉంది. సరోజ మీద కోపమూ, అసహ్యమూ పోయి జాలి చోటుచేసుకుంది. ఆలోచిస్తే ఇది దాని తప్పు కాదనిపించింది. శారీరక రుగ్మతలాంటిదే కదా ఈ మానసిక రుగ్మతానూ.. అయినా ఈ విపరీతమైన మనస్తత్వం సరోజ జీవితంలో తుపాను సృష్టించక మానదు. నా మనసంతా సరోజమీద జాలితో నిండిపోయింది.

"దాన్ని సైకియాట్రిస్టుకు చూపెడితే మంచిదేమోనే!''

"మంచిదే! కాని మనదేశంలో మనుషులూ, డాక్టర్లూ కూడా ఇంకా ఈ పద్ధతి ట్రీట్‌మెంట్‌కు అలవాటు పడలేదు. అసలు ముందు రుగ్మత అని, దీనికి ట్రీట్‌మెంట్ అవసరమని అది గుర్తిస్తే కదా! అది ఈ నాటి సమస్యకాదు. అనవసరంగా దాని గురించి ఆలోచించి నీ మనసు పాడుచేసుకోకు'' అంది ఓదారుస్తూ లలిత.

సరోజ జీవితం ఏమౌతుందో భవిష్యత్తే నిర్ణయించాలి అనుకున్నాను లలితను సాగనంపుతూ.

★

